ఘనంగా ఉగాది వేడుకలు

సాక్షి నెట్‌వర్క్: చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో తెలుగువారి నూతన సంవత్సరం ఉగాది వేడులకను మంగళవారం ప్రజలు ఘనంగా నిర్వహించుకున్నారు. శ్రీ క్రోధి నామ సంవత్సరం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. షడ్రుచుల సమ్మేళనం పచ్చడి పంపిణీ చేసుకుంటూ ప్రత్యేక వంటకాలను ఆరగించారు. అనంతరం పంచాంగ శ్రవణంలో పాల్గొన్నారు. కొత్త సంవత్సరంలో వివిధ రాశులవారి అదాయవ్యయాలు, శుభ ఫలితాలు, ఇతర విషయాలను వివరించారు. చిన్నారులకు పండుగ ప్రాముఖ్యతను తెలియజేశారు. అక్కడక్కడ కవిసమ్మేళనం నిర్వహించారు. కొన్ని గ్రామాల్లో ఉగాది రోజున బోనాలతో పాటు పట్నాలు నిర్వహించారు. డప్పుచప్పుళ్ల మధ్య శివసత్తుల పూనకాలతో భక్తులు ఆలయాలకు చేరుకున్నారు. అనంతరం దేవుళ్లకు నైవేద్యం సమర్పించారు. ఉగాది వేడుకల్లో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.


తిమ్మాపూర్: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉగాది వేడుల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ


తిమ్మాపూర్: ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంచాంగం వింటున్న కార్యకర్తలు, నాయకులు


చొప్పదండి: సాయిబాబా ఆలయంలో పంచాంగ శ్రవణం


సైదాపూర్: లస్మన్నపల్లిలో పోచమ్మ బోనాలు


వీణవంక: పంచాంగం వినిపిస్తున్న వేదపండితులు


శంకరపట్నం: పంచాంగ వినిపిస్తున్నపూజారి మురళీదరాచార్యులు


రామడుగు: రాంచంద్రాపూర్‌లో ఉగాది పచ్చడి పంపిణీ చేస్తున్న భక్తులు


రామడుగు: వెదిర శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో పంచాంగ నిర్వహిస్తున్న పండితుడు


కేశవపట్నం పోచమ్మ ఆలయంలో మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు


గన్నేరువరం: గునుకులకొండాపూర్‌లో పంచాగ శ్రవణం


జమ్మికుంట: పంచాంగం వినిపిస్తున్న వేదపండితులు

క్లుప్తంగా

రూ.ఆరువేల విరాళం


చెక్కు అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవిశంకర్

రామడుగు: మండలంలోని కొక్కెరకుంట గ్రామంలో శ్రీరేణుకా ఎల్లమ్మ తల్లి పట్నాల నిర్వహణకు మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ రూ.ఆరువేల విరాళం ప్రకటించారు. ఈసందర్భంగా గౌడ సంఘం సభ్యులకు మంగళవారం నగదు అందజేశారు.

ముద్దసాని దామోదర్‌రెడ్డి సేవలు మరువలేం

వీణవంక: మండలంలోని మామిడాలపల్లి గ్రామానికి చెందిన దివగంత మాజీ మంత్రి ముద్దసాని దామోదర్‌రెడ్డి సేవలు మరువలేమని సింగిల్ విండో మాజీ చైర్మన్ గంగాడి తిరుపతిరెడ్డి అన్నారు. దామోదర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో మంగళవారం మాట్లాడారు. టీడీపీ నాయకుడిగా నియోజకవర్గ అభివృద్ధికి ఎంతోకృషి చేశాడని, చిన్న వయస్సులోనే ఎమ్మెల్యే, మంత్రిగా పనిచేశారని కొనియాడారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో ప్రజల మన్నన పొందిన గొప్ప నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న వెంకటరమణారెడ్డి

శంకరపట్నం: మండలంలోని కన్నాపూర్ గ్రామంలో కరీంనగర్‌కు చెందిన లయన్స్‌క్లబ్ అలకాపూరి చలివేంద్రం ఏర్పాటు చేశారు. మాజీ సర్పంచ్ వెంకటరమణారెడ్డి మంగళవారం ప్రారంభించారు.

అంబేడ్కర్ జయంతోత్సవ కరపత్రాల ఆవిష్కరణ


హుజూరాబాద్‌లో జయంతోత్సవ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

హుజూరాబాద్: పట్టణంలోని అంబేడ్కర్ చౌక్ సమీపంలో మంగళవారం సాయంత్రం అంబేడ్కర్ జయంతోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ హాజరై మాట్లాడారు. జయంతోత్సవ కార్యక్రమంలో కవులు, మేధావులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జయంతోత్సవ కమిటీ చైర్మన్ ఖాళీద్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి సమ్మయ్య, జ్యోతిరావు పూలే జయంతి కమిటీ చైర్మన్‌శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడు జనార్దన్, బాబు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ స్థలంలో అక్రమ నిర్మాణం

పట్టించుకోని అధికారులు

మానకొండూర్‌రూరల్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం పక్కన సర్వే నంబర్ 1244లో ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం ఉంది. బస్టాండ్‌ను ఆనుకుని ఉన్న ఆర్టీసీ ఖాళీ స్థలం నుంచి రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన ఓవర్గంవారు అక్రమంగా రోడ్డు నిర్మాణం చేపట్టి రాకపోకలు సాగిస్తున్నారు. అధికారులు పట్టించుకోకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి దారిని మూసివేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.


అక్రమంగా నిర్మించిన దారి

సామూహిక జన్మదిన వేడుకలు


స్పందన అనాథ ఆశ్రమంలో సామూహిక జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

జమ్మికుంట: మున్సిపల్ పరిధి కొత్తపల్లిలోని స్పందన అనాథ ఆశ్రమంలో ఉగాది వేడకలు పురస్కరించుకొని ఫెర్టిలైజర్స్ ప్రైవేటు ఎంప్లాయిస్ యూనియన్ మండల అధ్యక్షుడు అంబాల రజనీకాంత్ ఆధ్వర్యంలో ఆశ్రమంలోని పిల్లల జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పిల్లలతో కేక్ కట్‌చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌రావు, తిరుపతి, జూపాక సందీప్, ఒల్లాల శ్రీకాంత్, సంపంగి రాకేశ్, రాజు, మహంకాళి శివ, దొడ్డెరాజు, మ్యాడగోని సురేశ్, పులలు సురేశ్, రాజు, అనిల్, మిడిదొడ్డి సాయిరాం, సాయి, అభి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం



కేక్ కట్‌చేస్తున్న నాయకులు

గన్నేరువరం: మండలకేంద్రంలో ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవాలను మంగళవారం ఎన్ఎస్‌యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి దేశరాజ్ అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, , ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి లింగంపల్లి శ్రీకాంత్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అనిల్, శ్రీకాంత్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు చంద్రారెడ్డి, యూత్ విభాగం నియోజకవర్గ కార్యదర్శి నవీన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అజయ్ పాల్గొన్నారు.

కొనసాగుతున్న వసంత నవరాత్రి ఉత్సవాలు

కరీంనగర్‌కల్చరల్: భగత్‌నగర్‌లోని హెలీప్యాడ్ గ్రౌండ్ పక్కన గల ప్రసన్నాంజనేయ దేవాలయంలో వసంత నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. మేయర్ సునీల్‌రావు చేతులమీదుగా మంగళవారం సీతారామ, లక్ష్మణ, ఆంజనేయస్వామి వార్ల ఉత్సవమూర్తులను ఆలయానికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

• **చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామకం**

సప్తగిరికాలనీ: తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కరీంనగర్‌కు చెందిన ఎలిగేటి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు వేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని చేనేత కార్మికుల సమస్యలపై పోరాడుతానని, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

• **రాజకీయ ప్రవేశానికి ఎన్ఎస్‌యూఐ పునాది**

కరీంనగర్ కార్పొరేషన్: రాజకీయ రంగ ప్రవేశానికి ఎన్ఎస్‌యూఐ పునాదిగా నిలుస్తోందని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లోని డీసీసీ కార్యాలయంలో మంగళవారం వేడుకలు నిర్వహించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఎన్ఎస్‌యూఐ ద్వారానే రాజకీయాల్లోకి వచ్చారని, రాష్ట్ర అధ్యక్షుడిగా ఎదిగి ఎంపీగా, ప్రస్తుతం మంత్రిగా ఉన్నారని పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షుడు మునిగంటి అనిల్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.

మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి


పోస్టర్ ఆవిష్కరిస్తున్న మున్నూరుకాపు సంఘం నాయకులు

జమ్మికుంట: రాష్ట్రంలో అధిక సంఖ్యలో ఉన్న మున్నూరుకాపులను ఆదుకునేందుకు, రూ.ఐదు వేల కోట్లతో కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని మున్నూరుకాపు సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి పొనగంటి మల్లయ్య అన్నారు. పట్టణంలో మున్నూరుకాపు యువగర్జన పోస్టర్‌ను మున్నూరుకాపు జర్నలిస్టుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి ఏబూషి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ నెల 14వ తేదిన జిల్లా కేంద్రంలో వీ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించే యువగర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మున్నూరుకాపు కార్పొరేషన్ పేదలు, ఆర్థికంగా వెనుబడినవారి పిల్లల చదువులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో వెనుకంజలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభా పరంగా రిజర్వేషన్ కల్పిస్తూ, సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, జిల్లా సంక్షేమ సంఘం నాయకులు సాయిని రవి, ఆకుల రాజేందర్, యూత్ నాయకులు రాజేందర్, అనుదీప్, సారంగం, రామ్మూర్తి, రవీందర్, నాయకులు కొలకాని రాజేందర్, పంతాటి రవీందర్, నారాయణ, సతీష్, శ్రీధర్, ప్రభాకర్, వెంకన్న, కొమురయ్య పాల్గొన్నారు.

'చంద్ర' ఆశయాలను కొనసాగించాలి

కరీంనగర్: భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం సీపీఐ అగ్ర నాయకుడు కామ్రేడ్ చండ్ర రాజేశ్వరరావు అమరుడయ్యారని ఆ పార్టీ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో చండ్ర 30వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. బడుగు బలహీన వర్గాలకు లక్షలాది ఎకరాల భూములు సాధించడానికి అనేక భూ పోరాటాలు చేసి, తనకున్న వందలాది ఎకరాలను పేదలకు పంచిపెట్టిన త్యాగధనుడు రాజేశ్వరరావు అని కొనియాడారు. బ్రిటీష్ వారికి, నైజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడారని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను నేటి యువతరం కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, బోనగిరి మహేందర్, నాయకులు సందీప్ రెడ్డి, మారుతి, గణేశ్, అభి, మణి తదితరులు పాల్గొన్నారు.


నివాళి అర్పిస్తున్న సీపీఐ నాయకులు